

# దేవస్థానం కమిటీ ప్రమాణస్వీకారం..

నేలకొండపల్లి జూలై 5 ప్రజావేదిక బ్యూరో :

నేలకొండపల్లి శ్రీ ఉత్తరేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ దయాకర్ రెడ్డి, హాజరయ్యారు. ఈవో కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్ మార్తి చంద్రమౌళి,ధర్మకర్తలుజిసామల కోటేశ్వరరావు,చిట్టెం శెట్టి వెంకటేశ్వర్లు,కొమ్మనబోయిన సీతారాములు, రాజపుత్ర సీతారాం సింగ్,పగిడికత్తుల సుజాత,లింగం శ్రీను, ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు జిల్లా నాయకులు నెల్లూరి భద్రయ్య, హాజరై



నూతన ధర్మకర్తల మండలికి హార్దిక శుభాకాంక్షలు. తెలియజేశారు

## జంట పట్టణాల్లో చికెన్ అమ్మకాలు దార్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలి



### -కమీషనర్ రామారావు

పలాస కాశీబుగ్గ జంట పట్టణాలలో గల చికెన్ షాపులలో నాణ్యతాప్రమాణా లు, పరిశుభ్రత లోపించాయని పుర ప్రజల నుండి పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ నడిపేన రామారావు ఈరోజు జంట పట్టణాలలో గల చికెన్ షాపుల యజమానులు మరియు శానిటేషన్ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీ రామారావు మాట్లాడుతూ చికెన్ షాపుల యజమానులు విధిగా ట్రేడ్ లైసెన్సులను కలిగి ఉండాలని, నాణ్యతను పరిశుభ్రతను పాటించాలని, ప్రభుత్వ నిర్దేశిత రేట్లకు మాత్రమే విక్రయించాలని అదే రకంగా బయో హజారస్ పదార్థమైన చికెన్ వేస్ట్ వలన ఎలాంటి దుష్ప్రభావం కలుగకుండా నేరుగా పురపాలక సంఘమే సేకరించి, వేలం పాట ద్వారా ఔత్సాహికులైన ఆక్వా రైతులకు చికెన్ వేస్ట్ ను అప్పగించి, తద్వారా పురపాలక సంఘానికి ఆదాయాన్ని సమకూర్చుకునే విధంగా ప్రణాళికలను రచిస్తున్నామని అందుకు సహకరించాలని కోరారు. అందుకు చికెన్ వ్యాపారస్తులందరూ అంగీకరించారు.



# శ్రీ చైతన్య (సిబిఎస్ఈ) స్కూల్ పాఠ్యపుస్తకాలు పట్టివేత

## పట్టించుకొని విద్యాశాఖ అధికారులు



ప్రజావేదిక బ్యూరో :

సూర్యాపేట జిల్లా లో చివ్వేంల మండలం పరిధిలో బీబీ గూడెం (సిబిఎస్ఈ)పర్మిషన్ లేకున్నా ఉన్నట్టు నడుపుకుంటున్న శ్రీ చైతన్య (సిబిఎస్ఈ) ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు నిబంధలకు వ విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు యూనిఫాం లు విద్యార్థులకు అమ్ముతూ అదికూడా అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమాలకు పాల్పడుతూ ఉన్న క్రమంలో ఈరోజు బీబీ గూడెం లో కార్పొరేట్ పాఠశాల అయిన శ్రీచైతన్య స్కూల్ (సిబిఎస్ఈ) లో సుమారుగా 10 లక్షల రూపాయల విలువైన పాఠ్యపుస్తకాలు యూనిఫాం పాఠశాలలో రెండు గదుల్లో అక్రమంగా ఉన్నాయనే సమాచారంతో బీసీ విద్యార్థి సంఘం లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో (సిబిఎస్ఈ)పర్మిషన్ లేకున్నా శ్రీచైతన్య స్కూల్ (సిబిఎస్ఈ) అని నడుపుకుంటున్న బిబి గూడెం ఒక ఇంట్లో అమ్ముతున్నారని తెలుసుకొని అక్కడ రెండు గదుల్లో పాఠ్యపుస్తకాలు కిక్కిరిసి ఉండటం చూసి ఉన్నతాధికారులైన Deo, గారికి ఫోన్ చేసినా లేపడం లేదు మెసేజ్ చేసిన పట్టించుకోవడం లేదు ఇన్ఫర్మేషన్ ఇచ్చాము. వారు ఈరోజు ఆప్షనల్ హాలిడే కావున మేము అందుబాటులో లేము అని చెప్పినారు తనికి చేసి పాఠ్యపుస్తకాలను గుర్తించి చర్యలు తీసుకుని పర్మిషన్ లేకున్నా శ్రీచైతన్య స్కూల్ అని నడుపుకుంటున్న బీబీ గూడెం చివ్వెంల మండలం పాఠశాలను బుక్స్ ఉన్న రూమ్ కీ బీసీ విద్యార్థి సంఘం మరియు లంబాడి హక్కుల పోరాట సమితి సంఘాల సమక్షంలో పట్టుకున్నారు అధికారులు . విద్యాశాఖ మాత్రం ఎలాంటి రెస్పాండ్ ఇవ్వడం లేదు వారం రోజుల క్రితమే వీళ్లకు సంబంధించిన సూర్యాపేట శ్రీ చైతన్య స్కూల్ సీజ్ చేసిన ఘటన తెలిసినదే కొద్దిరోజులుగా పట్టణంలో వివిధ పాఠశాలలపై ప్రత్యేకంగా బీసీ విద్యార్థి సంఘం మరియు లంబాడ హక్కుల పోరాట సమితి కలిసి ఆర్గనైజేషన్ లో ఇలాంటి అక్రమాలపైన ఎప్పటికప్పుడు స్పందిస్తూ బీసీ సంఘం రాష్ట్ర నాయకులు వావిళ్ళ రమేష్ గౌడ్ మరియు లంబడ హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు భూక్య రాజు నాయక్ మరియు బీసీ సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు పోలోజు మహేష్ చారి గార్ల ఆధ్వర్యంలో పాఠశాలల అక్రమాలపైన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మనుముందు విద్యావ్యవస్థలో జరుగుతున్న అక్రమాలపైన విద్యార్థుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తామని అలాగే రాబోయే రోజుల్లో పాఠశాలల్లో జరుగుతున్న అక్రమాల పైన నిబంధనలపైన సరైన అవగాహన తల్లితండ్రులకు కల్పించి వారిని కుడా మా పోరాటంలో భాగస్తులుగా చేసుకుని పాఠశాలల ప్రక్షాళనకు కృషి చేస్తామని వావిళ్ళ రమేష్ గౌడ్ భూక్యా రాజు నాయక్ పోలోజు మహేష్ చారి మరియు ఇతర సంఘ నాయకులు పేర్కొన్నారు.